GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✱ HYDERABAD ✱ BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

# గీతం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం తేది: 08-03-2018 న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని శివాజీ ఆడిటోరియంలో ప్రముఖ ఐటి సంస్థ ఎక్సెంచూర్ ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవానికి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మహిళా అక్షరాస్యత ద్వారానే దేశం అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తుందని ఐటి రంగంలోకి ప్రవేశిస్తున్న మహిళల సంఖ్య క్రమేపి పెరుగుతుండటం ఆహ్వానించ తగ్గ పరిణామమన్నారు. ఎక్సెంచూర్ ప్రతినిధులు మాట్లాడుతూ 2020 నాటికి తమ సంస్థలో పురుషులతో సమానంగా మహిళా ఉద్యోగులు ఉండేలా ప్రణాళిక రూపొందించుకున్నామని తెలిపారు. స్త్రీ, పురుషులు ఒకరు ఎక్కువ, తక్కువ అని భావించకుండా లింగ వవక్షత లేని వాతావరణంలోని పని చేయాలన్నారు. తమ సంస్థ అభిమతమన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆసుపత్రి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధరప్రసాద్, న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దీపా మోహన్, న్యాయకళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.ఉ మారావు, మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ డాక్టర్ కె.శిరీష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

**తేది: 8-3-2018,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**